ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,
శుక్రవారం 21, జులై 2023 8 పేజీలు

# గిరి విద్యార్థులు ఉన్నత స్థానాల్లో నిలవాలి



2 లో..

-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్ పాయ్
-ఐఐటీ విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్‌లు అందజేత

ఉట్నూర్, ప్రభాతవార్త: గిరివిద్యార్థులు ఐఐటీలలో సీట్లు సాధించడం అభినందనీయమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్ పాయ్ అన్నారు. బుధవారం సాయంత్రం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఐఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులకు ల్యాప్ ట్యాప్‌లను ఆమె అందించారు.

# భారీ వర్షాల' దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



2 లో..

చెరువులు, వాగుల వద్దకు వెళ్లొద్దు

జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకఉ జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండఆలని జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ సూచించారు. టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ఉన్న పోలీసు అధి కారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ అప్రమత్తం చేశారు.

# రేవంత్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి



2లో...

- రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

సారంగాపూర్, ప్రభాతవార్త : కరెంటును రద్దుచేసి, మూడు గంటలు మాత్రమే పంపిణీ ఇస్తామని అనుచిత వ్యాఖ్యలు చేసిన టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి రైతులకు వెంటనే క్షమాపణ చెప్పాలని రాష్ట్ర దేవాదాయ, న్యాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సారంగాపూర్ మండలంలోని స్వర్ణ గ్రామం రైతువేదికలో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ నియోజకవర్గంలో రైతు సభలు నిర్వహించగా ఎమ్మెల్యేలు పాల్గొని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తీర్మాణాలు చేశారు. ఆయా చోట్ల రైతు సభల్లో మాట్లాడుతూ చంద్రబాబుకు బినామీగా వ్యవహరిస్తున్న రేవంత్ రైతులపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఆయన క్షమాపణ చెప్పే వరకు ఆందోళనలు కొనసాగుతాయని తెలిపారు. రైతులు భారీ సంఖ్యలో హాజరై రేవంత్ వ్యాఖ్యలను ఖండించారని టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి రైతులపై అక్కసుతోనే విషం చిమ్ము తున్నాడని మంత్రి మండి పడ్డాడు



వివరాలు 2 లో..

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు వైద్య సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అనుసరించాల్సిన విధానాలపై జిల్లా వైద్యాధికారి రామకృష్ణతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ప్రతీ శుక్రవారం డ్రై డేగా పాటించి అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నీరు నిలువ ఉన్నచోట అవసరమైన ముందు పిచికారి చేయాలన్నారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్ధాఉలైన మలేరియా , టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ బోధకాలు, మ ఎదడు వ్యాపుతో పాటు ఇతర వ్యాధులను అరికట్టడానికి ఎప్పటి కప్పుడు అవ సరమైన చర్యలు తీసుకో వాలన్నారు.

2లో...

- తీన్మార్ మల్లన్నతో పని చేసేందుకు ముందుకు వచ్చిన మహిళలు

# తీన్మార్ మల్లన్న టీంలో భారీ... చేరికలు



2లో...

మేడ్చల్ డీఈఓ మల్లన్నకు క్షమాపణ చెప్పాలని హెచ్చరించిన మంచిర్యాల జిల్లా తీన్మార్ మల్లన్న 7200 టీం నాయకులు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త తీన్మార్ మల్లన్న టీం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పటేల్ సుధాకర్ అధ్యక్షతన, ఉపాధ్యక్షులు మహేష్ వర్మ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మహిళలు టీంలో చేరడం జరిగింది. అనంతరం అధ్యక్షులు పటేల్ సుధాకర్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలోని డిఈవో తీన్మార్ మల్లన్న పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, తీన్మార్ మల్లన్నకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# బీసీ కులవృత్తుల వారికి రూ.లక్ష చెక్కుల అందజేత

8లో...

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త : బీసీ కులవృత్తుల వారు 50 మంది లబ్ధిదారులకు లక్ష రూపాయల చెక్కులను గురువారం రోజు జిల్లా సమీకృత సముదాయ కార్యాలయ సమావేశం మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డితో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :**గ్రామాలలో ఇండ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని దీని కోసం ప్రత్యేక కార్య క్రమాలు నిర్వహించాలని ఆదే శించారు. ఎక్కువగా నీళ్లు నిల్వ ఉండే చోట మత్స్యశాఖ ఆధ్వర్యంలో గంబు సియా చేపలు పెచడం లాంటి కార్యక్రమాలుచేయాలన్నారు.



వ్యాధుల నివారణ కోసం పరిసరాల పరి శుభ్రతలో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా అవ సరమని పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ జిల్లా వైద్యాధికారి సుధాకర్ నాయక్, వైద్య సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

సారంగాపూర్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** బీఆర్ఎస్ ప్రభుత్వం రైతును రాజు చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని తెలిపారు. 24 గంటలు కరెంటు ఖచ్చితగా ఇస్తున్న సీఎంను ఏమిచ్చి రుణం తీర్చుకలేమన్నారు. మూడు గంటలు కరెంటు పంపినీ చేస్తున్న రేవంత్‌రెడ్డి రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ అధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి, ప్రముఖ వ్యాపార వేత్త అల్లోల మురళీ దర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ మాధ వరావు, సర్పంచ్ సుజాత నర్సా రెడ్డి, వంజర్ సర్పంచ్ లక్ష్మయ్య, సుచరిత రాజేశ్వర్ రావు, అడెల్లి పోచమ్మ దేవా లయ చైర్మెన్ ఐటి చందు, డిసిసిబి డైరెక్టర్ ఐర నారాయణరెడ్డి, ఫ్యాక్స్ చైర్మెన్ మాణిక్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ వంజరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ అడెల్లి పోచమ్మ చైర్మెన్ ఉట్ల రాజేశ్వర్, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్న టీంలో భారీ చేరికలు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** తీన్మార్ మల్లన్న చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను ఓర్వలేకనే దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. అనంతరం తీన్మార్ మల్లన్న టీం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ వర్మ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న చేస్తున్నటువంటి పనులను, ప్రజలకు చేస్తున్నటువంటి సేవను గుర్తించి, తీన్మార్ మల్లన్న టీంలో పనిచేయాలని ఉద్దేశంతో అనేక మంది మహిళలు ఈ రోజు టీంలో చేరడం జరిగింది. మంచిర్యాల జిల్లా నలుమూలల నుండి అనేక మంది టీం సభ్యులు ఉన్నారని రానున్న రోజుల్లో ప్రజలకు ఉపయోగపడేటువంటి కార్యక్రమాలు చేపడుతూ, అన్యాయాన్ని ఎండ గడుతూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతూ అనేక కార్యక్రమాలు చేపట్టబోతూన్నమని ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండా ఈ రోజు తీన్మార్ మల్లన్న కొట్లాడుతున్నటువంటి విద్యా, వైద్యం, నియామాకాలు, సత్వర న్యాయం రీకాల్ విధానం ప్రజలకు అందే విధంగా తీన్మార్ మల్లన్న టీం పని చేస్తుందని తెలిపారు. జిల్లాలోని వేమనపల్లి, కన్నెపల్లి మండలాల్లో ప్రభుత్వ పాఠశాలను పట్టించుకున్న నాధుడే లేకపోయాడని అన్నారు. కనీస వసతులు ఏర్పాటు చేయకుండా మూత్రశాలలు సైతం లేని దుస్థితి ప్రభుత్వ పాఠశాలలు ఉండడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. రానున్న రోజుల్లో ప్రతి పాఠశాలలను సందర్శించి ప్రజలకు తెలియపరిచే విధంగా కార్య క్రమాలు చేస్తామని జిల్లాలోని అన్ని మండలాల్లో రెండు రోజుల్లో తీన్మార్ మల్లన్న టీంలో మండల కమిటీలను నియమించడం జరుగు తుందని తెలిపారు. టీంలో చేరాల నుకునే వారు అధ్యక్షుడిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు రాకేష్, వెంక టేష్, చంద్రశేఖర్, లావణ్య, స్వప్న, రాధిక, సరస్వతి, ప్రియదర్శిని, షాహినా బేగం, ఎం.రాజేందర్, రామ్మోహన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ మాతా శిశువు ఆసుపత్రి సూపరిండెంట్ జిల్లా వైద్య అధికారిని బదిలీ చేయాలి

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సూపరిండెంట్ రాములు అలాగే జిల్లా వైద్యాధికారి శ్రీధర్‌లను బదిలీ చేయాలని టిఆర్‌నగర్‌కు చెందిన తోట మోహన్ అనే వ్యక్తి గురవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మాతా శిశు ఆసుపత్రిలో గర్భిణీలు మృతి చెందుతున్నారని అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు విధులు పిర్యాదు చేశానని ఇప్పటికీ వారిపై చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు.ఇప్పటికైనా వారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షునికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్‌వి అధ్యక్షుడు కొయ్యడ సతీష్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చేతుల మీదుగా గురువారం కేక్ కట్ చేయించి సతీష్ గౌడ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వెన్నం రవీందర్, వాసు, అఖిల్, నిఖిల్, లవన్ కుమార్, సముద్రాల రాజ్‌కుమార్, సతీష్, కోట సమ్మయ్య, కల్యాణ్, మనోజ్, ఫహీం భాయ్, జావిద్, శ్రీకాంత్ గౌడ్, మనోజ్ గౌడ్, మహమ్మద్ రఫీక్, బాలసాని శ్రీనివాస్, శివ, కొంకటి తిరుపతి నాయకులు తదితరులున్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

మానకొండూర్, ప్రభాతవార్త :

కిషన్‌రెడ్డిని ప్రభుత్వం అక్రమ అరెస్టుకు నిరసనగా మండల కేంద్రంలో కరీంనగర్ వరంగల్ ప్రధాన రహాదారిపై గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ పేదప్రజలకు డబల్ బెడ్ రూమ్ మంజూర్ చేస్తామని, హామీ ఇచ్చి కాలయాపై చేస్తున్న బాటసింగారానికి బయలుదేరిన కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని ప్రభుత్వం అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు సొల్లు అజయ్‌వర్మ, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పాని తిరుపతి, రావుల శంకరాచారి, లక్ష్మణాచారి, ప్రభాకర్‌గౌడ్, కార్యదర్శి కనుకుంట్ల ఆంజనేయులు, కోశాధికారి మీసా రమణయ్య, నాయకులు మాచర్ల కోటేశ్వర్, అడప రవి, ఆరెల్లి శ్రీహరి, భాషబోయిన ప్రదీప్‌యాదవ్, మార్కొండ రమేష్‌పటేల్, కిరణ్ పాల్గొన్నారు.

## జగిత్యాల స్పెషల్ బ్రాంచ్ సిఐగా నాగేశ్వర్ రావు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్‌గా కదిరి నాగేశ్వర్‌రావు నియామకమయ్యారు.గురువారం నాగేశ్వర్‌రావు ఎస్బీఐగా బాధ్యతలు స్వీకరించారు.జిల్లా పోలీస్ కార్యాల యంలో ఎస్పీ ఎగ్గడి భా స్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్‌రావు పూల మొక్కను అందజేయగా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.

## గిరి విద్యార్థులు ఉన్నత స్థానాల్లో నిలవాలి

ఉట్నూర్, ప్రభాతవార్త:




**మొదటి పేజి తరువాయి :**ఈసందర్భంగా పీఓ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్తానంలో నిలవాలని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని బోథ్ మండలం పార్థి పాల్‌సింగ్, నాయక్‌తండాకు చెందిన ఆడే రూపేష్, నార్నూర్ మండలం సోనాపూర్, ఉమ్రి గ్రామాలకు చెందిన రాథోడ్ నితీష్, జాదవ్ రాజు, కోటపెల్లి మండలం బొప్పారంకు చెందిన రవికుమార్, బెల్లంపల్లి మండలం తాళ్ల గిరిజ గ్రామానికి చెందిన నిత్యశ్రీలు దేశంలోనే అత్యున్నత విద్యాసంస్థలలో సీట్లు సాధించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఓ రాంబాబు, అధ్యాపకులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజి తరువాయి :**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ఆయా గ్రామాల సర్పంచ్‌లు చెరువుల వద్ద, వాగుల వద్ద ప్రమాదహెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేయాలని సూచించారకు. వర్షానికి ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి మట్టి ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంటుందని అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం డయల్ 100 సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు దృష్ట్యా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల నీటి ప్రవాహం గురించి అన్ని జాగ్రత్తలు తీసుకుని ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. వర్షాల దృష్ట్యా కరెంటు స్థంభాల దగ్గరకు ఎవరూ వెళ్లకూడదని అన్నారు. రోడ్లపైన ఎలాంటి చెట్లు పడిన పోలీసుశాఖ వారికి సమాచారం అందించాలని సూచించారు.

## ఆర్టీసి బస్సులను పునరుద్ధరించండి

జగిత్యాల,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల మండలంలోని పూడుర్ గ్రామానికి సుమారు మూడేళ్లగా వేములవాడ నుంచి జగిత్యాలకు, జగిత్యాల నుండి వేములవాడకు ఆర్టీసి బస్సులను సంబంధించిన అధికారులు నడపకపోవడంతో మండలంలోని ఏడు గ్రామాల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అధికారులకు ప్రజాప్రతినిధులకు పలుమార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.వేములవాడ డిపోకు చెందిన బస్సులు ఆరు టిప్పులు మండలంలోని చెప్యాల,కొడిమ్యాల పూడూర్ మీదుగా జగిత్యాలకు వెళ్లడంతో పూడూర్ నమిలికొండ అప్పారావుపేట, గౌరాపూర్, నరసింహులపల్లి, గోపాల్ రావుపేట,ఆరేపల్లి గ్రామాల ప్రజలకు విద్యార్థులకు రాకపోకలు సాగించు వివిధ శాఖల అధికారులకు మండల కేంద్రమైన కొడిమ్యాలకు రావాలన్న వేములవాడ రాజన్న దర్శనానికి వెళ్లాలన్న సౌకర్యంగా ఉండేది గతంలో జగిత్యాల నుండి బయలుదేరిన వేములవాడ బస్సు పూడూర్ నుంచి కొడిమ్యాల చెప్యాల మీదుగా వేములవాడకు వెళ్లడంతో ఈ ఏడు గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉండేది.ప్రస్తుతం వేములవాడ డిపో బస్సులను పూ డుర్ మీదుగా కాకుండా మండలంలోని నాచుపల్లి గ్రామం నుంచి నడపడంతో తాము ఇబ్బందులు పాలవుతున్నామని ఈ గ్రామాల ప్రజలు వాపో తున్నారు.ప్రజల ఇబ్బం దులు దృష్టిలో పెట్టుకొని ఆర్టీసి అధికారులు మండలంలోని చెప్యాల కొడిమ్యాల పూడూర్ మీదుగా జగిత్యాల వరకు జగిత్యాల నుండి పూడూర్,కొడిమ్యాల మీద చెప్యాల మీదుగా వేములవాడ వరకు బస్సులు నడపాలని కోరారు.

# గ్రామపంచాయతీ కార్మికుల గోడును పట్టించుకోని తెలంగాణ ప్రభుత్వం

### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పాటిల్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో వారికి హామీనిచ్చి ప్రస్తుతం గ్రామ పారిశుద్య కార్మికులను పట్టించుకోని బీర్ఎస్ అసమర్థ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది. గురువారం బాసర మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గ్రామ పారిశుద్య కార్మికులకు సంపూర్ణ మద్దతు తెలిపి దీక్షలో కూర్చుని తమ సంఘీభావాన్ని వ్యక్తం చేసి వారితో మాట్లాడడం జరిగింది. బతకడానికి విధులు నిర్వహిస్తున్న గ్రామ కార్మికులు నెల నెల జీతాలు ఇవ్వలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉంది. ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నెలల జీతాలు తీసుకుంటున్నారు కానీ గ్రామ కార్మికుల డిమాండ్లు మాత్రం పరిష్కరించడం లేదు. ఒకవేళ వీరికి పరిష్కారం కాకుంటే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు బండి సంజయ్‌లకు కార్మికుల సమస్యలను తెలియజేస్తామని తెలపడం జరిగింది. వీరితో పాటు అసెంబ్లీ మాజీ కన్వీనర్ అనంతగిరి రాజన్న, కోదటి భగవంతురావు, కొంద పూర్ గంగాధర్, బిద్దూర్ రమేష్, సి.హెచ్. సాయినాథ్ తదితరులు ఉన్నారు.

# బీజేపీ నేత రామారావు పాటిల్ అక్రమ హౌజ్ అరెస్ట్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



భారతీయ జనతాపార్టీ రాష్ట్రశాఖ పిలుపుమేరకు నియోజకవర్గాల్లో అర్హులైన వారందరికీ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ చేయాలని, వాటి పరిశీలన కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో నిర్మించినటువంటి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పరిశీలనకు వెళ్తున్నటువంటి రాష్ట్రకార్యవర్గ సభ్యులు రామారావు పాటిల్‌ని గురువారం రోజు ఉదయం వారి స్వగృహంలో పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముధోల్ ముధోల్ నియోజక వర్గంలో అర్హులైన పేద ప్రజలందరికీ నాణ్యతతో కూడిన నిర్మాణమైన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అంతేకాకుండా ఇటీవల లక్కీడ్రా నిర్వహించి కేటాయించిన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లలో ఆ నిర్వహణ పూర్తి తప్పుగా ఉందని, అనర్హు లకు కేటా యించడం జరిగిందని ఆరో పించారు. కుభీర్ మండలంలోని మాలేగావ్ గ్రామంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇంకా పూర్తి కాలేదని, వీర్‌గావ్ తాండలో నిర్మించిన, తిమ్మాపూర్ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్‌లు పూర్తిగా నాసిరకంగా నిర్మించడంతో లీకేజీలు ఏర్పడుతున్నాయని, ఎప్పుడు కూలడానికి సిద్దంగా ఉన్నాయో అని తెలియక లబ్ధిదారులు ఇటువంటి ఇండ్లలో ఉండడానికి వెనుకంజ వేయడం జరుగుతుందని అన్నారు. భైంసా పట్టణ శివారులో నిర్మించిన ఈ ఇండ్లు పూర్తిగా నాసిరకంగా నాణ్యత లేకుండా నిర్మించడం, వాటిని నిజమైన లబ్ధిదారులకు కాకుండా కేవలం అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, పలుకుబడి కలిగిన వ్యక్తులకే కేటాయించారని తక్షణమే వాటన్నింటిని రద్దుచేసి నిజమైన అర్హులైన పేద ప్రజలకఉ , కేటాయించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. వీరితోపాటు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తాలోడ్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## వినతిపత్రం అందజేసిన బీసీ నాయకుడు

*నిర్మల్, ప్రభాతవార్త :*



నిర్మల్ జల్లా కేంద్రంలో బీసీల లక్ష రూపా యల ఆర్థిక సహాయం పథకం దేవాదా యాశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా 50 మంది బీసీ వృత్తి దారులకు చెక్కులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రిని బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సుంకెట పోశెట్టి కలిసి జిల్లాలోని మిగతా 2 నియోజకవర్గాలను కూడా త్వరలో దరఖాస్తు చేసుకున్న వారందరికి లక్ష ఆర్థిక సహాయం చెక్కులు ఇవ్వాలని కోరుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికలు రాకముందే దరఖాస్తు దారులందరికీ చెక్కుల పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా కార్యదర్శి కొండూరు శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్గం చేసిన బిజేపి నాయకులు

*లక్షెట్టిపేట, ప్రభాతవార్త*

మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలోని ఊత్కూర్ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేసిన బిజేపి నాయకులు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూంల పరిశీలనకు వెళ్లిన బిజేపి ఎంపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అక్రమ అరెస్ట్‌కు నిరసన లక్షెట్టిపేట ఊత్కూర్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దహనం చేసిన బిజేపి నాయకులు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను బిజేపి పార్టీ ఎప్పుడూ ప్రశ్నిస్తూనే ఉంటుందని నిర్బంధాల ద్వారా మా పోరాటాలను ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు హరిగోపాల్, వాసు, మధు, ప్రభాకర్, రమేష్ పాల్గొన్నారు.

## సదర్‌మాట్ వద్ద యాత్రికులకు తగిన ఏర్పాట్లు చేయాలి

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



సదర్మాట్ వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని ఖానాపూర్ తహసిల్దార్, ఇరిగేషన్ అధికారి నవీన్ కుమార్‌కి గురువారం రోజు వినతి పత్రంను మొఘల్‌పుర సొసైటి కమిటి సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖానాపూర్ మండలంలోని మేడంపల్లి గ్రామ శివారులో గల సదర్మాట్ ఆయకట్టు అందాలను సందర్శించడానికి ప్రతీయేట చుట్టుపక్కల గల ఖానాపూర్, మల్లాపూర్, మెట్‌పల్లి, తదితర మండలాల నుంచి ప్రతీయేటా పెద్ద సంఖ్యలో సందర్శకులు విహారయాత్రలకు ఇక్కడికి విచ్చేస్తుంటారు. కానీ ఇక్కడికి విచ్చేస్తున్న సందర్శకులకు కనీస సౌకర్యాలు అందించడంలో యంత్రాంగం అధికారుల విఫలం కావడంతో సందర్శకులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అక్కడ కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డు లేనందున ర్పతీయేట ఎవరో ఒకరు మృత్యువాత పడుతున్నారని, దీనివలన నీటమునిగి మృత్యువాత పడుతున్నారని మొఘల్‌పురా సొసైటి అద్యక్షుడు ముషీర్ , ఉపాధ్యక్షుడు అర్షద్ అహ్మద్ ఖాన్ అన్నారు. గత సోమవారం మెట్‌పల్లి పట్టణానికి చెందిన షేక్ రిహాన్(17) అనే యువకుడు విహారయాత్రకు వచ్చి ఇక్కడ ప్రమాదం ఉందని తెలువక నీట మునిగి తన ప్రాణాలు కోల్పోవడం జరిగింది. అధికారులు దీనిపై స్పందించి ప్రత్యేకశ్రద్ధ చూపించి, ఇకపై అక్కడ ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ప్రమాదాలు జరిగేచోట ఫెన్సింగ్ వేయించి ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేసి అక్కడ ఒక వాచ్‌మెన్‌ను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మొఘల్‌పుర సొసైటి అధ్యక్షులు ముషీర్, ఉపాధ్యక్షులు అర్షద్ అహ్మద్‌ఖాన్, మొయిజ్, ముక్తసిర్ ఖాన్, ఫసి ఉల్‌హక్, సల్మాన్ ఖాన్, రిజ్వాన్, అవేస్, రియాజ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## యూనిట్ I పంప్‌హౌజ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



దిలావర్‌పూర్ మండలంలోని గుండంపల్లి గ్రామాన్ని జిల్లా పాలనాధికారి వరుణ్‌రెడ్డి సందర్శించి కెనాల్, పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గుండంపల్లి గ్రామంలోని యూనిట్ 1 పంప్ హౌజ్‌లో ప్యాకేజీ 27 లక్ష్మీ నర్సింహస్వామి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను పరిశీలించారు. శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్‌తో నిర్మిస్తున్న ప్రాజెక్టు నిర్మాణ పనులను డెలివరీ సిస్టర్న్ యూనిట్ 1ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులు పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ అధికారులు సుశీల్ కుమార్, రామారావు, ఎంపిడివో మోహన్, ఎంపివో అజీజ్‌ఖాన్, పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నేత శ్రీహరిరావు పరామర్శ

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ పట్టణం బుధవార్‌పేట్‌కు చెందిన ఉప్పర్‌చిన్ని(33) మున్సిపల్ ట్రాక్టర్ డ్రైవర్ విధులో భాగంగా ఇటీవల ప్రమాదవశాత్తు బంగల్‌పేట్ చెరువులో పడి మరణించారు. ఇట్టి విషయం తెలుసుకున్న ఉద్యమనేత, కాంగ్రెస్ నిర్మల్ నియోజకవర్గ నాయకులు కూచాడి శ్రీహరిరావు గురువారం రోజు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

**ఉప్పరి చిన్ను భార్య రేఖకు ఆర్థిక సహాయం అందజేత..**

అలాగే నిర్మల్ పట్టణం ప్రియదర్శినినగర్ కాలనీకి చెందిన దోర రామగౌడ్(72) అనారోగ్యంతో ఇటీవల మరణించారు. ఇట్టి విషయం తెలిసిన శ్రీహరిరావు, వారి కుమారుడు దోర సాయికిరణ్ గౌడ్‌లను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీహరిరావుతో పాటు గడ్డం నర్సారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నాందేడపు చిన్ను, కుంట వేణు, గాజుల రవి, ప్రవీణ్ రావు, గణేష్ ఇమ్రాన్, కత్తి సురేష్, అరుణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కడెం ప్రాజెక్టు మరో వరదగేటు ఎత్తివేత

*కడెం, ప్రభాతవార్త :*

ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నిర్మల్ జిల్లా కడెం జలాశయంలోకి ఇన్‌ఫ్లో వరదనీరు వచ్చి చేరుతుండడంతో కడెం ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా పెరిగిపోతుంది. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 700 అడుగులు కాగా భారీ వర్షాల మూలంగా వేలాది క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నీరు వచ్చి చేరుతుండడంతో గురువారం నాటికి కడెం ప్రాజెక్టు నీటిమట్టం 691.900 అడుగుల వద్ద ఉంది. ప్రాజెక్టులోకి వస్తున్న వరద నీరు ఇన్‌ఫ్లో 9667 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో 11167 క్యూసెక్కుల నీరు నీటిపారుదలశాఖ అధికారులు ప్రాజెక్టుకు చెందిన 9వ, 17వ నెంబర్ వరద రెండు గేట్లను పైకెత్తి గోదావరిలోకి నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

# కారుణ్య నియామకాలతో యువతకు ఉపాధి

**-సంస్థ పురోభివృద్ధిలో యువ ఉద్యోగుల పాత్ర కీలకం**
**-శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త



సింగరేణి సంస్థ కారుణ్య నియామకాలు చేపడుతూ యువతకు ఉపాధి కల్పింస్తుందని శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి అన్నారు. కారుణ్య నియామకాల్లో భాగంగా 32 మంది యువతీ, యువకులకు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి గురువారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ సింగరేణికి సంస్థ దేశానికే తలమానికమని అన్నారు. యువ ఉద్యోగులు విధులకు గైర్హాజరు కాగా కాకుండా, క్రమశిక్షణతో పని చేయాలని కోరారు. సంస్థ పురోభివృద్ధిలో యువ ఉద్యోగుల పాత్ర కీలకమని అన్నారు. ఉద్యోగాలు పొందిన వారసులు కష్టపడి పని చేయడంతో పాటు వారి తల్లిదండ్రుల బాగోగులు చూసుకోవాలన్నారు. యువ ఉద్యోగాలు రక్షణతో పనిచేస్తూ సింగరేణి సంస్థకు అధిక లాభాలు తేవాలని కోరారు. సీనియర్ ఉద్యోగుల సలహాలు సూచనలు తీసుకుని వృత్తిలో నైపుణ్యాన్ని పొంది రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని, సింగరేణిలో శ్రీరాంపూర్ ఏరియాను ప్రమాద రహిత ఏరియాగా నిలపాలని జనరల్ మేనేజర్ సూచించారు. ఇప్పటి వరకు శ్రీరాంపూర్ ఏరియాలో 3353, సింగరేణి వ్యాప్తంగా 11311 కారుణ్య నియామక పత్రాలు జారీ అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఎస్వోటు జీయం రఘు కుమార్, ఐకె ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, డిజియం (పర్సనల్) అరవింద రావు, సీనియర్ పివో కాంతారావు, పీవోపి బాపయ్య, సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూలో సీట్లు పొంది సత్తాచాటిన సిఓఈ ఆణిముత్యాలు

**-అభినందించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



అత్యంత నాణ్యమైన టెక్నికల్ కోర్సులను ఆఫర్ చేస్తున్న జవహర్ లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్సిటి(జెఎన్‌టీయు)లో సీట్లు సాధించి తమ సత్తా చాటారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సిఓఈ బెల్లంపల్లి విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం కళాశాల నుండి 32 మంది ఎంపీపీ విభాగం నుండి ఎంసెట్‌కు హాజరు కాగా 31 మంది క్వాలిఫై అయినట్లు ప్రిన్సిపల్ ఐనాల సైదులు తెలిపారు. వీరిలో నలుగురు విద్యార్థులు రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన జవహర్ లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్సిటి (జేఎన్ టియూ) హైదరాబాద్‌లో సీట్లు సాధించడం గర్వ కారణం అన్నారు. వీరితో పాటు మరో 18 మంది విద్యార్థులకు రాష్ట్రం లోని టాప్ టెన్ ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు సాధించారన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అందిస్తున్న ప్రతి సౌకర్యాన్ని ఉపయోగించుకొని ఉన్నత విద్యా అవకాశాలు సాధనలో బెల్లంపల్లి సిఓఈ విద్యార్థులు ముందుండడం ఆనందకరంగా అనిపిస్తుంది అన్నారు. ప్రతిష్టాత్మకమైన జెఎన్టీయూ- హైదరా బాద్‌లో సీట్లు సాధించడం పట్ల ఆదిలాబాద్ రీజియన్ సంక్షేమ గురుకులాల ఆర్సీఓ కొప్పుల స్వరూ పరాణి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆమె ఫోన్ ద్వారా ప్రత్యేకత అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సైదులు, వైస్ ప్రిన్సిపల్ కె.రాజ్‌కుమార్, అధ్యాపకులు శ్రీరామ వర్మ, మిట్ట రమేష్, చందా లక్ష్మీనారాయణ, సుంకరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలో పూర్తి అయిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే దివాకర్ రావు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే దివాకర్ రావు లక్షెట్టిపేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కేటాయించబడిన ఎనిమిది కోట్ల నిధులలో నుండి మూడు కోట్ల రూపాయల పనులు పూర్తి కావడంతో గురువారం ప్రారంభించిన ఎమ్మెల్యే దివాకర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్షెట్టిపేట మున్సిపాలిటీ ఏర్పడిన తరువాత ఎంతో అభివృద్ధి జరిగింది. ఇంతకు ముందు గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు సంవత్సర కాలంలో పదిలక్షలు, ఇరవైలక్షల అభివృద్ధి నిధులు మానరతమే వచ్చేవి మున్సిపాలిటీ ఏర్పడిన తరువాత కోట్లలో నిధులు వచ్చి మున్సిపాలిటీ రూపురేఖలు మారాయి. లక్షెట్టిపేట మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మేనేజర్ శ్రీహరి, కౌన్సిలర్లు చాతరాజ రాజన్న, సురేఖ నాయక్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ఒక్కరోజు వర్క్‌షాప్ నిర్వహణ

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి ఏరియాలోని ఎల్లందు క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కే.గురువయ్య జియం సేఫ్టీ, డిజియం ఎస్.విశ్వనాథ్ బెహరా డి.ఎం.ఎస్ ఎలక్ట్రికల్ ఎస్సీ జెడ్ హైదరాబాద్ ముఖ్య అతిథి, వారి ఆధ్వర్యంలో గనులలో విద్యుత్ పంపిణీ నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశం పైన ఒక్క రోజు వర్క్‌షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా విధులలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగులకు మౌనం పాటించారు. తరువాత వారు మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ గనులలో విద్యుత్ సరఫరాలో జరిగే ప్రమాదాలు నిర్వహణ తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. అదేవిధంగా వర్క్‌షాప్, సి.హెచ్.పి 135 కె.వి సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరాలో తీసుకోవలసిన జాగ్రత్తల గుర్తించి వివరించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా రక్షణ సూత్రాలు పాటిస్తూ తమ విధులను నిర్వహించాలని అధికారులను సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.గురువయ్య జియం సేఫ్టీ చీఫ్ గెస్ట్ విశ్వనాథ్ బెహరా డి.ఎం.ఎస్ ఎలక్ట్రికల్ ఎస్‌సిజెడ్ హైదారాబాద్ కె.హెచ్.ఎన్ గుప్తా బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ ఏజీయం ఏఎస్‌వో రవీందర్, ఎం.నాగేశ్వరరావు జియం ఈ అండ్ ఎం డబ్ల్యూఎస్ఎస్, ఈఎం జి.మోహన్ రెడ్డి జియం మందమర్రి ఏరియా, బి.సంజీవ రెడ్డి జియం శ్రీరాంపూర్ ఏరియా, జి.దేవేందర్ జియం బెల్లంపల్లి ఏరియా, రాజేశ్వర్ రెడ్డి ఎస్‌వోటుజియం మందమర్రి అన్ని ఏరియాలో వర్క్‌షాప్ సిహెచ్‌పి 135 కెవి సబ్‌స్టేషన్ ఈ అండ్ ఎం అధికారులు పాల్గొన్నారు.




**మంచిర్యాల వార్త**

# సైబర్ నేరాలపై గ్రామస్థులకు అవగాహన

వేమనపల్లి, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండల కేంద్రమైన రాజారాం గ్రామంలో గురువారం నీల్వాయి ఎస్ఐ సుబ్బారావు తన సిబ్బందితో సందర్శించారు. ఈ మధ్య కాలంలో జరుగుతున్న మోసాల పట్ల మొదలైన వాటిపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. డయల్ 100, బాల్య వివాహాలు, బాల కార్మికులు, మూఢనమ్మకాలు, సైబర్ నేరాలు, అటవీ చర్యలు మొదలైన వాటిపై అవగాహన కల్పించారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్**

నస్పూర్, ప్రభాతవార్త



ఇటీవల కురుస్తున్న వర్షాల దృష్ట్యా నస్పూర్ పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్ అన్నారు. గురువారం నస్పూర్ మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ వార్డు ఆఫీసర్స్, సిబ్బందితో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్ మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద నీటితో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో సహకరించాలని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉంటున్న వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అనంతరం సీసీసీ నస్పూర్ ఎస్సై ఎం.రవి కుమార్ మాట్లాడుతూ విపత్కర పరిస్థితుల్లో సహాయక చర్యలు చేపట్టాడానికి పోలీస్ సిబ్బంది ఎల్లవేళాలా అందుబాటులో ఉంటారని తెలిపారు. అత్యవసర సేవల కోసం నస్పూర్ మున్సిపాలిటీలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, ఏదైనా ఎమర్జెన్సీ ఉంటే 9949219646, 9398943181, 8500258180 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, శ్రీరాంపూర్ ఎస్సై కే.రాజేష్, రెవెన్యూ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

నస్పూర్, ప్రభాతవార్త



నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కస్తుర్భా గాంధీ బాలికల పాఠశాలలో గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఆర్.బి.ఎస్, కె ఇంచార్జి డాక్టర్ అనిత, నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సమతలు పాల్గొని నులిపురుగుల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్ విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేసి, పాఠశాల పరిసరాల్లో బ్లీచింగ్ పైడర్ చల్లించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్‌వో మౌనిక, టీచర్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల బిల్లులను వెంటనే చెల్లించాలి

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ పట్టణంలోని డీఆర్సి కార్యాలయంలో గురువారం ఎనగంటి భిక్షపతి, పత్తిపాక శ్రావన్‌కుమార్ ఆద్వర్యంలో పీఆర్‌టి యూటిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాని ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాస్ పాల్గొని మాట్లా డుతూ గత సంవత్సరం కాలంగా ఉపాధ్యా యులకు సంబంధించిన జనరల్ ప్రావిడెంటన ఫండ్ లోన్లు, మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులు, సప్లమెంటరి పిల్లలు, సరెండర్ లీవ్ బిల్లులు, డీఏ ఏరియర్స్ బిల్లులు, పీఆర్సి ఏరియర్స్ బిల్లులు, సంవత్సరం కాలంగా ఈ కుబేర్ నందు పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లుల అంశంపై ఆర్థిక మంత్రికి అనేక సార్లు పీఆర్‌టియూటీఎస్ రాష్ట్ర శాఖ పక్షాన ప్రాతినిధ్యం చేయడం జరిగిందని అన్నారు. అయినా కూడా నేటి వరకు సమస్యలు పరిష్కారం కాలేదని,



కావున ఈ బిల్లులన్నీ జూలై 31వ తేదీలోపు ఉపాధ్యాయల వ్యక్తిగత ఖాతాల్లోకి జమ కాకపోతే ప్రత్యేక్ష ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) వలన ఉద్యోగ, ఉపాధ్యాయయుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని అన్నారు. కావున 1 సెప్టెంబర్ 2004 నుండి మొదలు పెట్టిన సీపీఎస్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీముని రద్దు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు ఓపీఎస్ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. ప్రభుత్వ ఉత్తర్వులు 317 నందు ఇతర జిల్లాలకు కేటాయించబడిన ఉపాధ్యా యులకు భవిష్యత్తులో ఏర్పడే ఖాళీలలలో వారి సొంత జిల్లాలకు కేటాయించే విధంగా ట్రాన్స్ఫర్ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల, జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మడావి హనుమంతు, గడ్డం భిక్షపతి తంగడపల్లి రాకేష్, ఇందారపు ప్రకాష్, ముంజంపల్లి రమేష్, గుళ్ళల్లి రవిశంకర్, డి. గంగాభవాని, చంద్రశేఖర్, దోకె దామోదర్, ఇందారపు వికాస్, గుండు యాదగిరి, సమత,సుజాత శంకర్‌కుమార్, బుబానాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్లకు గంతలతో జీపీ కార్మికుల నిరసన

*కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ మండల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాగజ్‌నగర్ మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల కార్మికులు సమ్మె చేపడుతున్నారు. ఈ సమ్మె గురువారం నాటికి 15వ రోజుకు చేరుకోగా సమ్మెలో భాగంగా కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటియూ జిల్లా ఉపాధ్యాక్షుడు ముంజం ఆనంద్ మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రతకు పాటు పడుతూ చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు గత 15 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి. రమేష్, ధర్మయ్య, చైన్‌రావు, సుధాకర్ బాబు, భాస్కర్, లక్ష్మి, సంధ్య, భాగ్య, సోగల రాజ్‌కుమార్, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## వంటావార్పుతో గ్రామ పంచాయతీ కార్మికుల నిరసన

*సిర్పూర్ (టి) ,ప్రభాతవార్త :*



గత 16 రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందింకపోవడంతో గురువారం రోజున గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా వంటా వార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ న్యాయనమై డిమాండ్ల పై గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెను తెలంగాణ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయం అన్నారు. చాలీ చాలనీ వేతనాలతో గ్రామాల అభివృద్ధికి స్వచ్ఛతకు పనిచేస్తున్న కార్మికులపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని అన్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజమ్మ, మారుతి, రాహుల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## దేశీదారు పట్టివేత

*సిర్పూర్ (టి) ,ప్రభాతవార్త :*



సిర్పూర్(టి) మండల కేంద్రంలోని వెంకటరావ్‌పేట్ రోడ్డు వద్ద గురువారం ఎక్సైజ్ సీఐ మంగమ్మ, ఎస్ఐ కిషన్ ముదస్తు సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేయగా దేశీదారు బాటిల్స్ లభించినట్లు సీఐ మంగమ్మ తెలిపారు. ముత్యంపేట గ్రామానికి చెందిన దుర్గం ముకుంద్ మహారాష్ట్ర పోడుస గ్రామం నుండి తన సొంత గ్రామమైన ముత్యంపేట్‌కు తరలిస్తుంగా టీవీఎస్ ఎక్సఎల్ వాహనంపై 99 దేశీదారు బాటిళ్ల తరలిస్తు పట్టుబడినట్లు తెలిపారు. ఈ మేరకు దుర్గం ముకుంద్‌పై కేసు నమోదు చేసినట్ల సీఐ తెలిపారు. ఈ దాడిలో సీఐ మంగమ్మ, ఎస్ఐ కిషన్, సిబ్బంది వెంకటేష్, శ్రీనివాస్, లింగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

*కడెం, ప్రభాతవార్త :*

రైతుల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్ అన్నారు. గురువారం నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో మండల రైతులతో సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. రాష్ట్రంలో రైతుల పంటలసాగు కొరకు 24 గంటలకు కరెంటు సీఎం కేసీఆర్ అందిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు కరెంటు 24 గంటలు రైతులకు వద్దు అంటూ బహిరంగంగా మాట్లాడుతూ రైతుల పట్ల వివక్ష చూపుతున్నారన్నారు. రైతు అభివృద్ధి సంక్షేమానికి చేపడుతున్న పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. అన్నివర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## ఖాళీలైన ప్రభుత్వ కార్యాలయాలను ప్రభుత్వ హాస్టల్‌లకు కేటాయించాలి

*ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :*

ఖాళీలైన ప్రభుత్వ కార్యాలయాలను ప్రభుత్వ వసతి గృహాలకు కేటాయించాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సహదేవరావు కోరారు. గురువారం నూతన సమీఖ్రుత కలెక్టరేట్ భగవంలో విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు సమీకృత కలెక్టరేట్లు తరలిపోవడంతో ఖాళీ అయిన ప్రభుత్వ కార్యాలయలను అద్దె భవనల్లో కొనసాగుతున్న ఎస్సీ,ఎస్టీ, బీసి, ఎస్ఎంఎస్ బాలికలు, బీసి ఎస్ఎంఎస్ బాలురకు కేటాయించాలని పేర్కొన్నారు. అదే విధంగా ఎస్‌సి బాలుర హాస్టల్ శిథిలావస్థకు చేరవడంతో ఖాళీ అయిన ప్రభుత్వ కార్యాలయాలను హాస్టల్‌లకు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి కార్తిక్, కేబిపిఎస్ జిల్లా కార్యదర్శి దినకర్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షులు నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి పార్టీ మండల అధ్యక్షుడిగా వేణుగోపాల్

*కెరమెరి ,ప్రభాతవార్త :*



భారతీయ జనతా పార్టీ కెరమెరి మండల అధ్యక్షుడిగా వేణుగోపాల్‌ను నియమించారు. గురు వారం కాగజ్‌నగర్ పట్టణం లోని బీజేపి కార్యా లయంలో బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ సంగం వేణుగోపాల్‌ను మండల అధ్యక్షుడిగా నియ మించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ తమపై ఎంతో సమ్మకంగా పార్టీ మంల అధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా ఆత్మా నాయక్ చర్ల మురళీ ధోని , కోట్నాక విజయ్, శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శి రంగు శ్రీకాంత్,పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ... రూరల్ ఎస్ఐ సోనియా

*కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :*

భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐ సోనియా సూచించారు. భారీ వార్షలు కురుసు_్నందున వాగులు, వంకలు, వరదలు వస్తున్నాయని సమీప గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అత్యవసర సమయాల్లో బయటకు రావాలని, వాగులు దాటే ప్రయత్నం చేయరాదని అన్నారు. అదే విధంగా పంట పొలాలకు వెళ్లినప్పుడు ఉరుములు, మెరుపులు వస్తున్న సమ యంలో చెట్ల కింద ఉండకుండా త్వరగా ఇంటికి చేరుకోవాలని అన్నారు.



## పాతపెన్షన్ సాధన రథయాత్ర పోస్టర్ల విడుదల

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పాత పెన్షన్ సాధన రథయాత్ర పోస్టర్లను గురువారం మున్సిపల్ కమీషనర్ అంజయ్య విడుదల చేశారు. టీఎస్‌సీపీఎస్‌ఈయు ఆధ్వర్యంలో ఈ నెల 23న కాగజ్‌నగర్‌లో పాత పెన్షన్ సాధన సంకల్ప సభ రథయాత్ర ఉంటుందని, జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి పెద్దింటి క్రాంతి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముడిమడుగల, కాగజ్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు దోంగ్రి గజానంద్, జిల్లా నాయకులు సంతోష్ దోంగ్రి జాడి శ్రీనివాస్, టీఎన్‌జీఓ బాధ్యులు రఫీక్, మున్సిపల్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# సిడాం శంభు సేవలు చిరస్మరణీయం

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
తుడుందెబ్బ వ్యవస్థాపకులు సిడాం శంభు చేసిన సేవలు చిరస్మరణీయమని బీఎస్పీ ఖానాపూర్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి సోయం రాందాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో సిడాం శంభు 5వ వర్ధంతిని జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీఎస్పీ ఖానాపూర్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి సోయం రాందాస్ మాట్లాడుతూ మారుమూల గ్రామంలో పుట్టి, ఆదివాసుల హక్కుల సాధనకు నిరంతరం కృషి చేసిన గొప్ప విప్లవకారుడని, ఆదివాసుల సమస్యల పరిష్కారానికి నిత్యం పోరాడే వారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడిచి, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



ఈకార్యక్రమంలో బీఎస్పీ పార్టీ మండల అద్యక్షుడు పెందూర్ అంకుష్, పట్టణ అధ్యక్షుడు భవాళే కిరణ్, ఖానాపూర్ నియోజక వర్గ ఉపాధ్యక్షుడు వావల్కర్ శివాజీ, ఉట్నూర్ డివిజన్ అధ్యక్షులు సోన్ కాంబ్లే సునీల్, మండల కార్యదర్శి మెస్రం మురారి, ఆదివాసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు మడావి లచ్చు. కాంబ్లే కోండిబా, సోయం మాదవ్ పాల్గొన్నారు.

## అడవి పంది దాడిలో రైతుకు తీవ్ర గాయాలు



**నేరడిగొండ, ప్రభాతవార్త:**
రైతుపై అడవి పంది దాడి చేసి గాయపర్చిన ఘటన మండలంలోని కుమారి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. కుమారి గ్రామానికి చెందిన బాగోతుల సాయి ఉదయం తన పొలానికి వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో తనపై అడవి పంది దాడి చేసింది. అది గమనించిన తోట రైతులు అరుస్తూ పందిని తరిమి వేశారు. అనంతరం దాడికి గురైన రైతును 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.

## రెవెన్యూ డివిజన్ సాధనకు బీజేపీ మద్దతు



**బోథ్, ప్రభాతవార్త:**
మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని గత నాలుగు రోజుల నుంచి రిలే దీక్షలు చేపట్టారు.గురువారం సాధన సభ్యులకు మద్దతుగా బీజేపీ నాయకులు మద్దతునిచ్చారు. బోథ్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు బీజేపీ పార్టీ తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, ఎంపీ సోయంబాపురావు ద్వారా అధికారులపై, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు జీవీ రమణ, ఓబీసీ జిల్లా అధ్యక్షులు గొర్ల రాజుయాదవ్, నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం అందించడంలో జాప్యం



**బోథ్, ప్రభాతవార్త:**
ఈఏడాది కురిసిన అకాల వర్షాలకు రబీ పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వపరంగా పరిహారం మంజూరు అయిన రైతులకు అందించడంలో జాప్యం జరుగుతుందని బోథ్ నియోజక వర్గ ఓబీసీ నియోజక వర్గ కన్వీనర్ తూము సూర్యం వాపోయారు. తక్షణమే నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి రాజు, సింగం భోజారెడ్డి,కత్తూరి సతీష్, పోశెట్టి, నాగన్న పాల్గొన్నారు.

## మహిళలు ఆత్మసైర్థ్యంతో ముందుకెళ్లాలి

**- డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి**

**- కుట్టుమిషన్లను పంపిణీ**



**జైనథ్, ప్రభాతవార్త:**
మహిళలు ఆత్మసైర్థ్యంతో ముందుకెళ్లాలని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. మండలంలోని దీపాయిగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన న్యాక్ సంస్థ ద్వారా ఉచిత కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా న్యాక్ సెంటర్లలో కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేశారు. ఈకార్యక్రమంలో రైతుబంధు మండల కో ఆర్డినేటర్ ఎస్ లింగారెడ్డి, దీపాయిగూడ, గ్రామ సర్పంచ్ బొల్లి గంగన్న, ఆదిలాబాద్ మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, న్యాక్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## మరుగుదొడ్లు నిర్మించాలని ఎంపీఓకు వినతి పత్రం అందజేత



**నేరడిగొండ, ప్రభాతవార్త:**
మండలంలోని పబ్లిక్ మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించాలని ఎంపీడీఓ, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులకు మండల వార్డు సభ్యులు వినతి పత్రం సమర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శనివారం వారసంత జరుగుతుందని ఆదిలాబాద్, నిర్మల్, కిన్వటన నుంచి హైదరాబాద్‌కు నిత్యం వందలాది మంది ప్రయాణలు చేస్తూ ఉంటారని ప్రయాణికులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులను, ప్రజాప్రతినిధులను గమనించాలని ఇటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.

## తప్పులు వేలెత్తి చూపితే ముందస్తు అరెస్టులు చేయడం సరికాదు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



పేద ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తొమ్మిదేళ్లయిన పూర్తి స్థాయిలో పేద ప్రజలకు అర్హులైన వారికి డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో వాటిని పరిశీలించించేందుకు వెళ్లిన రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర సహాయ మంత్రి కిషన్‌రెడ్డిని బీఆర్ఎస్ ప్రభుత్వం అరెస్ట్ చేయడం సిగ్గుచేటని ఆదిలాబాద్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి లోక ప్రవీణ్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే తొమ్మిదేళ్లు అవుతున్న ఇంత వరకు అర్హులైన పేద వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వని దౌర్భాగ్య పరిస్థితి తీసుకొచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని విమర్శించారు. రాబోయే రోజుల్లో రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడుతారని హెచ్చరించారు. ఇప్పటికే యువతతో పాటు రైతులు ప్రజలు భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి కోరుకుంటున్నారన్నారు.

## మాజీ మంత్రి సీఆర్ఆర్ హఠ్మారణం

**- జిల్లా కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు మంత్రిగా పని చేసిన చిల్కూరి రాంచంద్రారెడ్డి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. రాష్ట్రానికి, ఆదిలాబాద్ జిల్లాకి ఎన్నో సేవలందించిన గొప్ప మానవతా విలువలు గల నాయకుడిగా పేరుగాంచిన మాజీ మంత్రి రాంచంద్రారెడ్డి మరణంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కన్నీరుమున్నీ రవుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి జిల్లాకి పెద్ద దిక్కుగా ఉన్న నాయకులు ఇలా చనిపోవడం వల్ల పార్టీ కూడా తీరనిలోటుఅని నాయకులు అంటున్నారు.

## తర్నం వంతెనను పరిశీలించిన డీసీసీ అధ్యక్షులు

**జైనథ్, ప్రభాతవార్త:** మండలంలోని తర్నం బ్రిడ్జి కృంగిపోవడంతో జైనథ్, బేల మండల ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్ అన్నారు. ఎమ్మెల్యే జోగురామన్న అశ్రద్ధ వల్లనే జైనథ్, బేల మండల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు వస్తున్నాయని, నాసిరకం తూట్పాలిస్ తాత్కాలిక వంతెనను నిర్మించి ఎమ్మెల్యే జోగురామన్న లక్షల కమిషన్లు తీసుకున్నాడని, చిన్నపాటి వరదలకే వారు వేసినటువంటి తాత్కాలిక వంతెన తెగిపోవడంతో జైనథ్, బేల, మహారాష్ట్ర వెళ్లే ప్రయాణికులకు, రైతులకు చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని డీసీసీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్ తెలిపారు.

# రాజకీయ కురువృద్ధుడు, మాజీ మంత్రి చిలుకూరి రామచంద్ర రెడ్డి మృతి



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి చిలుకూరి రామచంద్రా రెడ్డ కొద్దిసేపటి క్రితం నిమ్స్ ఆసుపత్రిలో మరణించారు. ఆయన వయస్సు 78 సంవత్సరాలు కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో నిమ్స్ లో చేరిన రామచంద్రా రెడ్డ బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆకస్మికంగా మరణించారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా పనిచేశారు. రామచంద్రా రెడ్డి ఆకస్మిక మృతి పట్ల టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రి రామచంద్రా రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు. రామచంద్రా రెడ్డి జీవిత కాలం ప్రజా సేవకు అంకిత మయ్యారని నిజాయితీ, క్రమశిక్షణతో రాజకీయాలు చేసి గొప్ప వ్యక్తి రామచంద్రా రెడ్డి అని ఆయన అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకురాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నా అని రేవంత్ రెడ్డి అన్నారు. చిలుకూరి రామచంద్ర రెడ్డి కోదాడలో 4వ ఏప్రిల్ 1944లో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి చిలుకూరి వెంకటరెడ్డి, రామచంద్రరెడ్డి తన జీవిత కాలంలో అనేక పదవులు అలంకరించారు. పంచాయతీ సమితి ప్రెసిడెంట్‌గా, ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్టేట్ మెంబర్‌గా, ఎమ్మెల్యేగా, ఇరిగేషన్ మినిస్టర్‌గా ఎలాంటి కలంకం లేకుండా ప్రజలకు నిస్వార్థ సేవలను అందించారు. వయోభారం కారణంగా క్రియాశీలక రాజకీయాల్లో పాల్గొనలేకపోయి ప్పటికి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ వచ్చారు. ఆయన లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం.

## లక్కీడ్రా పద్ధతిన బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశం కొరకు విద్యార్థుల ఎంపిక

**–జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్**

**నస్పూర్, ప్రభాతవార్త**

2023–24 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశాలకు అర్హత గల షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులను లక్కీడ్రా పద్ధతిన ఎంపిక చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ సంచాలకులు పి.రవీందర్ రెడ్డితో కలిసి తల్లిదండ్రుల సమక్షంలో లక్కీడ్రా పద్ధతిన విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లక్కీడ్రా పద్ధతిన విద్యార్థినీ, విద్యార్థుల ఎంపిక ప్రక్రియ సజావుగా సాగిందని, 1వ తరగతిలో ప్రవేశం కోసం 113 మంది దరఖాస్తు చేసుకోగా 91 మందిని ఎంపిక చేయడం జరిగిందని, 5వ తరగతిలో 146 మంది దరఖాస్తు చేసుకోగా 92 మందిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశం కొరకు ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఏకగ్రత, చిత్తశుద్ధితో చదువుకొని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి సురేష్, సహాయ సాంఘీక సంక్షేమ అధికారి యం.రవీందర్, సంబంధిత అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అవగాహన కొరకు ఈవిఎం, వివి పాట్ ప్రదర్శన కేంద్రం

**–జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్**



**నస్పూర్, ప్రభాతవార్త**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ.వి.ఎం., వి.వి పాట్ ప్రదర్శన కేంద్రాన్ని ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమితో కలిసి ఈ.వి.ఎం., వి.వి పాట్ ప్రదర్శన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల సంవత్సరం కావడంతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం (ఈ.వి.ఎం( వినియోగించే విధానం తెలుసుకునేందుకు ప్రజల సౌకర్యార్థం ఈ.వి.ఎం., వి.వి పాట్ ప్రదర్శన కేంద్రం ప్రారంభించడం జరిగిందని, వివిధ పనుల నిమిత్తం సమీకృత కలెక్టరేట్ వచ్చే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డి.టి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఖానాపూర్, ప్రభాతవార్త :**

దస్తురాబాద్ మండలంలోని మున్యాల్ తాండలో గురువారం రోజు జరిగిన తీజ్ ఉత్సవాలకు ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే రేఖా నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజన ఆడపడు చులతో నాట్యమాడి ఉత్సాహం నింపి తీజ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు , నాయకులు, గిరిజనులు బీదర్లో పాల్గొన్నారు.

## రైతులకు నిండుగా కరెంటు ఇచ్చే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్

**– ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్**



**ఖానాపూర్, ప్రభాతవార్త :**

దేశంలో ఎక్కడాలేనివిధంగా ఒక తెలంగాణ రాష్ట్రంలోనే రైతులకు నిండుగా కరెంటు ఇచ్చే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్ నాయక్ అన్నారు. గురువారం రోజున పెంబి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులతో సమావేశమై మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉంటే ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీ నాయకులు కేసీఆర్ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, వీటన్నింటిని తిప్పికొట్టి ప్రతిపక్షాలకు చెంపపెట్టు లాగా మరోసారి సీఎం కేసీఆర్‌ను గెలిపించాలని కోరారు. రైతుల క్షేమం గురించి నిరంతరం సీఎం కేసీఆర్ ఆలోచిస్తూ ఉంటాడని, దానిలో భాగంగానే రైతు భీమా, రైతుబంధు, తదితర పథకాలను తీసుకువచ్చి రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుంటే కాంగ్రెస్ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మూడు గంటలు కరెంటు సరిపోదా అని అనడం , సంక్షేమ పథకాలకడు అడ్డుపడడం చాలా విడ్డూరంగా ఉందని తెలిపారు. రానున్న రోజుల్లో రెండు పార్టీలకు ప్రజాయుద్ధంలో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ గ్రామంలో మూడురోజుల్లో ఇంకుడు గుంతలను పూర్తిచేయాలి


**– డిఆర్‌డివో పిడి విజయలక్ష్మి**



**సారంగాపూర్, ప్రభాతవార్త :**

జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి సారంగాపూర్ మండల కార్యాలయంలో సమీక్షా సమావేశంకు హాజరై ఉపాధిహామీ పనులపై సమీక్ష చేసి, సామూహిక ఇంకుడు గుంతలు ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో రూఫ్‌టాప్ హార్వెస్టింగ్ ఇంకుడు గుంతలు నిర్మాణం మూడు రోజులలో అన్ని గ్రామాల్లో పూర్తి చేయాలని తెలిపారు. ప్రతీ గ్రామపంచాయతీలో సామూహిక ఇంకుడు గుంతలు కనీసం 10 పూర్తి చేయాలని ఆదేశించారు. హర్టికల్చర్ ప్లాంటేషన్‌లో మామిడి, నిమ్మ, సీతాఫలం, జామ వంటిపండ్ల తోటలు పెట్టుకునే రైతులను గుర్తించి ప్రోత్సహించాలని, మొక్కలు నాటడం త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిడి ఓస ప్రసాద్, ఎంపిడివో,ఎంపివో, ఏపివో, ఏపిఎం, ఇసి, టిఎలు, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఎలు హాజరయ్యారు.

## జళకళతో నిండుకుండలా జలాశయాలు



**ఖానాపూర్, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మండలం సదర్మాట్ జలాశయం, కడెంలోని కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టులు జళకళతో కొత్త అందాలను సంతరించుకున్నాయి. ఇటవల ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు జలపాతాలకు వరదనీరు భారీగా చేరుకోవడంతో సదర్మాట్, కడెం ప్రాజెక్టు అందాలను తిలకించడానికి పర్యాటకులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. కుటుంబ సమేతంగా పిల్లాపాపలతో తరలివచ్చి జలపాత ప్రాంగణంలో ఉత్సాహంగా గడిపి, పర్యాటకులు జలపాతం అందాలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించుకున్నారు.

## తొలితరం ఆదివాసీ ఉద్యమ నాయకులు స్వర్గీయ సిడాం శంభు



**ఉట్నూర్,ప్రభాతవార్త:**

తొలితరం ఆదివాసీ ఉద్యమ నాయకులు స్వర్గీయ సిడాం శంభు అని జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ అన్నారు. మండలంలోని మత్తడి గూడలో జరిగిన వర్ధంతి సభ కార్యక్రమానికి ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి హాజరయ్యారు. అనంతరం ఆయన సమాది వద్ద నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఉట్నూర్ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, జీవవైవిద్య నిర్వహణ కమిటీ సభ్యులు మర్సుకోల తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ సలీముద్దీన్, నాయకులు దావుల రమేశ్, సెడమకి సీతారాం, సాజిదిసీద్దిక్, రాజేశ్వర్, గెడం మారుతి, సిడాం జంగ్‌దేవ్ పాల్గొన్నారు..

## సింగరేణి కాంట్రాక్ట్ ఉద్యోగుల రిజిస్ట్రేషన్ సిస్టం గురించి సమీక్ష సమావేశం



**మందమర్రి, ప్రభాతవార్త**

మందమర్రి ఏరియాలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జియం సేఫ్టీ గరువయ్య మందమర్రి ఏరియాలో గల అన్ని గనుల రక్షణ అధికారులు సంక్షేమ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిజియం ఐటి పి.హరి శంకర్ రావు, మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ ఉద్యోగుల రిజిస్ట్రేషన్ సిస్టం వెబ్ అప్లికేషన్‌లో గల వివిధ రకాల రిపోర్ట్సని ఏవిధంగా వెబ్ అప్లికేషన్‌లో పొందుపరచాలి అనే అంశం పైన అందరు అధికారులతో విపులంగా చర్చించి అధికారులకు తగిన సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి, ఎస్‌వోటు జియం రాజేశ్వర్ రెడ్డి, ఏఎస్‌వో రవీందర్, డిజీయం సివిల్ శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, అన్ని గనుల రక్షణ అధికారులు, సంక్షేమ అధికారులు, క్లర్కులు పాల్గొన్నారు.

## చదరంగం పోటీలను ప్రారంభించిన మంచిర్యాల జిల్లా చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీ



**మందమర్రి, ప్రభాతవార్త**

ప్రపంచ చదరంగం రోజును పురస్కరించుకొని మందమర్రి పట్టణంలోని బురదగూడెంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ నందు మంచిర్యాల జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి మాజీ విప్ నల్లాల ఓదేలు ముఖ్య అతిథిలుగా పాల్గొని చదరంగం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదరంగం ఆటను జీవితంలో ఒక భాగంగా ఎంచుకోవాలని పిల్లలు చదరంగం ఆటను అలవాటు చేసుకోవడం ద్వారా మెదడు చురుకుగా పనిచేస్తుందని అందుకే ఈ ఆటను పిల్లలు అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చదరంగం అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం.డి సిరాజ్ ఉర్ రహమాన్, మాజీ ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ వజీర్ సుల్తాన్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కోట సుధాకర్, లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ చైర్మన్ దామెర్ల సిద్దయ్య, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు జె.రవీందర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంగల తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ టౌన్ ఇంచార్జి బత్తుల శ్రీనివాస్, పాల్గొన్నారు.

## పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి

**–మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ**

**నస్పూర్, ప్రభాతవార్త**

ప్రస్తుత పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎఈస్స వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించిన అనంతరం కలెక్టరేట్ పరిపాలన అధికారికి మెమోరాండం ఇచ్చి మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తమన్న, బిజేపి పార్టీ ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ సాధిస్తానని మాట ఇచ్చాడని, ఆ మాట పై ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ సీనియర్ లీడర్ తులా మధుసూదన్, కుశ్నపల్లి నారాయణ మాదిగ, కొలుగూరి విజయ్ మాదిగ, కదారి రమేష్ మాదిగ, అట్కపురం సమ్మయ్య మాదిగ, కొండ్ర ఉదయ్ మాదిగ, వడ్ల కొండ సంజయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులు రైతుభీమాకు దరఖాస్తు చేసుకోవాలి

### ... మండల వ్యవసాయ విస్తరణ అధికారి సృజన

*కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :*



గ్రామంలోని అర్హులైన రైతులు రైతుభీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల విస్తరణ అధికారి (ఏఈఓ) సృజన అన్నారు. గురువారం కాగజ్‌నగర్ మండలంలోని కోసిని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పలువురు రైతుల నుండి రైతుభీమా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ రైతు భీమా పథకంలో పేరు నమోదు చేసుకున్న రైతు మరణిస్తే అతడి నామినికి రూ. 5లక్షల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ ఏడాది జూన్ 18వ తేది వరకు ధరణిలో రిజిస్ట్రేషన్ పూర్తయిన రైతులు 18 నుండి 59 ఏళ్ల మధ్య వయసు గల రైతులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని అన్నారు. రైతుభీమా పథకంలో పేర్లను నమోదు చేసుకునేందుకు వచ్చేనెల 5వ తేదీ వరకు గడువు ఉన్నందున పట్టా పాసు పుస్తకాలు ఉండి రైతు భీమా పథకంలో పేర్లు నమోదుకోసి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తు పారంతో పాటు పట్టా పాసు పుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్, నామిని వివరాలతో స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోసిని గ్రామ సర్పంచ్ నగునూరి శ్రీనివాస్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించండి

### -విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### -ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్‌పాయ్

*ఉట్నూర్, ప్రభాతవార్త:*



ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని బుధవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్‌పాయ్ ఉపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం ఉట్నూర్‌లోని బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాలలు, మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టోర్ రూమ్‌ను పరిశీలించి సరుకులను రికార్డులలో ప్రతి రోజు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈసందర్భంగా పీఓ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించాలన్నారు. ప్రతి విద్యార్థిలో అభ్యాస సామర్థ్యాలను పెంచేలా విద్యాబోధన చేయాలని ఆదేశించారు. అక్షర జ్యోతి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న శిక్షణ, సబ్జెక్టుల వారీగా బోధన తీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

*కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శిమల్లన్న స్వామి దేవాలయంలో అధిక శ్రావణ మాసం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు నరహరి శర్మ, అర్చకులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం దంపతులు, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి కుటుంబ సభ్యులు మల్లన్న స్వామి ఆలయంలో శివలింగానికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం దంపతులను ఆలయ కమిటి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘ మహిళా అధ్యక్షురాలు, ఇట్యాల ఎంపిటిసి గజ్జల జయలక్ష్మి సురేష్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## ప్రజల ఇబ్బందులు తొలగించాలి

*ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :*



బురదగూడ గ్రామంలో నాలుగు వరుసల జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న బీసి కాలనీలో డ్రైనేజి, బస్‌స్టాప్ వద్ద యు టర్న్ ఏర్పాటు చేయాలని ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, గ్రామస్థులతో కలిసి కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావును కోరారు. గురువారం సమీకృత కలెక్టరేట్ భవనంలో జిల్లా కలెక్టర్‌కు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జాతీయ రహదారి ఏర్పాటులో గ్రామ సమీపంలో రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజి ఏర్పాటు చేస్తామన్న అధికారులు ఇప్పటి వరకు డ్రైనేజి ఏర్పాటు చేయకపోవడంతో ఇటీవల కురుస్తున్న వర్షాలకు వరద నీరు ఇండ్లలోకి చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి డ్రైనేజి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశార. అదే విధంగా బురదగూడ బస్‌స్టాప్ వద్ద యూ టర్న్ ఏర్పాటు చేయకపోవడంతో రహపల్లి, చొరపల్లి, రాజూరా బురుదగూడ గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే బస్‌స్టాప్ వద్ద యూ టర్న్ ఏర్పాటు చేయాలని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వైస్‌ఎంపిపి సుకంరి మంగ పెంటయ్య, ఎంపీటిసి కాల్వ రమేష్, సర్పంచ్ బూసి బీమేష్, గ్రామస్థులు మనిగొండ వెంకన్న, ప్రకాష్, సదయ్య, రమేష్, తదితరులు ఉన్నారు.

## మంత్రి, కలెక్టర్‌ల చేతుల మీదుగా బీసీ కులవృత్తుల వారికి రూ.లక్ష చెక్కుల అందజేత

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*



**మొదటి పేజి తరువాయి :**బీసీ కులవృత్తుల వారు 50 మంది లబ్ధిదారులకు లక్ష రూపాయల చెక్కులను గురువారం రోజు జిల్లా సమీకృత సముదాయ కార్యాలయ సమావేశం మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డితో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతగా నియోజకవర్గానికి 50 మందికి ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున చెక్కులను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 14,521 నమోదు చేసుకున్నారని, వారిలో 11,746 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో ఉన్న విశ్వబ్రాహ్మణ, నాయిబ్రాహ్మణ,రజక, కుమ్మరి, కమ్మరి, కంసాలి, మేదరి, వంటి వేలాది మంది కుటుంబాలకు లబ్ధి చేకూరనున్నదని, ప్రతీ లబ్ధిదారుడికి సహాయం అందేవరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి తన వంతుగా పూర్తి సహకారం

### -ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



**మొదటి పేజి తరువాయి :** సనాతన హిందూ ధర్మ ప్రాశస్త్యాన్ని నేటి తరానికి తెలియజెప్పేలా ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించాలని, ఆలయాల అభివృద్ధికి తన వంతుగా పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. పట్టణంలోని రిమ్స్ ఆస్పత్రి ఆవరణలో గల మహా గణపతి ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న షెడ్ నిర్మాణ పనులను గురువారం భూమి పూజ చేసి ప్రారంభించారు. షెడ్ నిర్మాణానికి అయ్యే దాదాపు పదిహేను లక్షల రూపాయల ఖర్చును ఎమ్మెల్యేనే అందించనుండడంతో ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడారు. రిమ్స్ ఆస్పత్రి ఆవరణలో నిర్మించిన మహా గణపతి ఆలయంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు షెడ్ అవసరమైన కమిటీ సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కౌన్సిలర్ బండారి సతీష్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు కొత్తావార్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాయ మాటలు నమ్మొద్దు

### -బీఆర్ఎస్ మాజీ మంత్రి గోడం నగేష్



*బోథ్, ప్రభాతవార్త:*

మండలంలోని సోనాల పార్టీ(బి), పార్టి(కె), చింతలబోరి, దేవులనాయక్‌తండా, అజ్జర్, వజ్జర్ గొల్లపూర్‌లో గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం మాజీ మంత్రి పర్యటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బీజేపీ ప్రజా సంక్షేమాన్ని వద్దంటుందని మాజీ మంత్రి గోడం నగేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇస్తున్నటువంటి 24 గంటలు ఉచిత విద్యుత్ అవసరం లేదు. 3గంటలు ఇస్తే చాలు అంటున్నా కాంగ్రెస్ పార్టీ అలాంటి పార్టీ నాయకులను నమ్మవాల్సిన అవసరం ఉందని ప్రశ్నించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీ పేదలకు ఉచిత పథకాలు ఇవ్వనవసరం లేదని అంటుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఎకరానికి 10వేలు, రైతు బీమా, 24గంటల ఉచిత విద్యుత్ ఇచ్చే రైతుల ప్రభుత్వమని దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ పేరుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, ఇచ్చోడ ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, తాంసి జడ్పీటీసీ తాటిపెల్లి రాజు, భీంపూర్ జడ్పీటీసీ కుమరం సుధాకర్, బోథ్, బజార్‌హత్నూర్ పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, వెంకన్న పాల్గొన్నారు.

## తాండూర్ గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెకు సిపిఐ సంఘీభావం

*బెల్లంపల్లి, ప్రభాతవార్త*

తాండూర్ మండలంలో గత 15 రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు పెంచాలని సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయతీ సమాయ కార్యదర్శిలుగా నియమించాలని రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మె చేస్తున్నారు. వీరు చేస్తున్న న్యాయ పరమైన సమ్మెకు బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ భారత కమ్యూనిస్టు పార్టీ తరుపున సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల కార్యదర్శి సాలిగామ సంతోష్, పట్టి శంకర్ మాదారం టౌన్ సెక్రటరీ, జిల్లా సమితి సభ్యులు గుండా చంద్రమాణిక్యం, బియ్యాల ఉపేందర్, నాయకులు సముద్రాల ఆనంద్, మలిశెట్టి సత్యనారాయణ, ఎడ్ల భీమేష్, ఎడ్ల బాపు, సింగాపూర్